క్లుప్తంగా

సంపూర్ణ ఆరోగ్యమే ధ్యేయంగా 'పోషణ పక్షం'

సూర్యాపేట : సంపూర్ణ ఆరోగ్యమే ధ్యేయంగా పోషణ పక్షం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సీడీపీఓ సుబ్బలక్ష్మి తెలిపారు. బుధవారం సూర్యాపేట పట్టణంలోని బొడ్రాయి బజార్ సెక్టార్ అంగన్వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన పోషణ పక్షం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బొడ్రాయి బజార్ సెక్టార్ అంగన్వాడీ సూపర్‌వైజర్ గోనె నాగమణి, అంగన్వాడీ టీచర్లు తంతేనపల్లి సుజాత, చాగంటి సైదమ్మ, సకినాల ఉషారాణి, మేడి సునంద, ఎస్‌కే. జహంగీర్ బీ పాల్గొన్నారు.

22వ వార్డులో..

సూర్యాపేట అర్బన్ : పట్టణంలోని 22వ వార్డు జమ్మిగడ్డ అటుకుల బజార్‌లో బుధవారం పోషణ్ పక్షం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీడీపీఓ సుబ్బలక్ష్మి హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏసీడీపీఓ రూప, జమ్మిగడ్డ సెక్టార్ అంగన్వాడీల సూపర్‌వైజర్ నగితా, డీసీ కృష్ణయ్య, అంగన్వాడీ టీచర్ గుండగోని సుజాత, సునీత, ఏఎన్ఎం అవంతి, ఆశ వర్కర్ సైదమ్మ, అంగన్వాడీ ఆయా దుర్గ భవాని తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్ యువ వికాసంపై అవగాహన సదస్సు

భానుపురి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన రాజీవ్ యువ వికాస పథకంపై జిల్లా మైనార్టీ కార్యాలయంలో శాఖ అధికారి జగదీశ్వర్‌రెడ్డి బుధవారం అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకునే గడువును ప్రభుత్వం ఈ నెల 14వ తేదీ వరకు పొడిగించిందన్నారు. కార్యక్రమంలో పాస్టర్లు, మైనార్టీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మైనర్లకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరం

సూర్యాపేటటౌన్ : మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వారి తల్లిదండ్రులపై, వాహన యజమానులపై చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం అన్నారు. బుధవారం పట్టణంలోని ఖమ్మం ఎక్స్ రోడ్డు వద్ద వాహనదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వరాదని, ఏదైనా ప్రమాదాలు జరిగితే అందుకు వారే బాధ్యులవుతారని చెప్పారు. 18 ఏళ్లు నిండి, డ్రైవింగ్ లైసెన్స్ పొందిన తర్వాత మాత్రమే వాహనాలు నడపాలని తెలిపారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



పనులను ప్రారంభిస్తున్న సుధాకర్‌రెడ్డి

నూతనకల్ : గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించడం కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి అన్నారు. బుధవారం యడవెల్లిలో రూ.15లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించి మాట్లాడారు. ఎమ్మెల్యే మందుల సామేల్ కృషితో గ్రామాల్లో అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మద్రు ప్రసాద్ రావు, గుగులోతు కృష్ణ, భయ్యా గంగయ్య, తొనుకునూరి సైదులు, గాజుల అశోక్, బంటు బద్రి, పాల్వాయి కార్తీక్, దేవరకొండ సాయి, పాల్వాయి పరశురాం, యాదగిరి పాల్గొన్నారు.

పౌష్టికాహారం అందజేత

అర్వపల్లి : గర్భిణులు పౌష్టికాహారం తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని జాజిరెడ్డిగూడెం పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి అన్నారు. కొమ్మాల గ్రామ పల్లె దవాఖానలో రక్తహీనతతో ఇబ్బంది పడుతున్న గర్భిణులకు బుధవారం ప్రొటీన్ మెడిసిన్, పౌష్టికాహారాన్ని స్వచ్ఛందంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మందడి పూర్ణచంద్రారెడ్డి, ఏఎన్ఎం అనంతుల సరస్వతి, నాయకులు కె.సైదులు, ప్రవీణ్, వీరభద్రం, వీరారెడ్డి, వెంకటాద్రి, నాగులు, సైదులు, శ్రీరాములు, వెంకన్న, అవిలేను, ఊర్మిళ, వర్షిత, రోజ, కవిత పాల్గొన్నారు.

సామూహిక అక్షరాభ్యాసం

నూతనకల్: అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సీహెచ్ఓ శరణ్‌నాయక్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని చిల్పకుంట్ల అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్వహించిన సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సోమయ్య, అంగన్‌వాడీ టీచర్లు బండపల్లి సరస్వతి, ఉపాధ్యాయురాలు రజినీ, ఆశాలు పద్మ, రేణుక, సోమలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనుల పరిశీలన

అర్వపల్లి : ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా ప్రతి ఒక్కరికి ఉపాధిని కల్పించడం జరుగుతుందని ఎంపీడీఓ టి.గోపి చెప్పారు. కుంచమర్తి గ్రామంలో జరుగుతున్న ఉపాధిహామీ పనులను బుధవారం పరిశీలించారు. కొలతల ప్రకారం పనులు చేస్తే తగిన కూలి వస్తుందని తెలిపారు. వేసవి దృష్ట్యా ఉపాధి పనులు చేసే ప్రదేశంలో ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లింగయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ ఏడుకొండలు, చిలుకల సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

డంపింగ్ యార్డుల్లా కల్వర్టులు

- నకిరేకల్–తానంచర్ల హైవే కల్వర్టులపై చెత్త, వ్యర్థాలు పడేస్తున్న సమీపంలోని ఇళ్ల ప్రజలు
- దుర్వాసనతోపాటు కుక్కలు, కోతుల బెడద ఎక్కువై ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు



అర్వపల్లి సమీపంలో వ్యర్థాలతో నిండిన కల్వర్టు



సీతారాంపురం సమీపంలో..



తుంగతుర్తి ప్రాంతంలో..

అర్వపల్లి : నకిరేకల్–తానంచర్ల 365 హైవేపై ఉన్న కల్వర్టులు డంపింగ్ యార్డులను తలపిస్తున్నాయి. రోడ్డు వెంట వచ్చే వర్షపు నీరు వెళ్లడానికి హైవేపై 365 జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా నియోజకవర్గంలో శాలిగౌరారం మండలం నుంచి జాజిరెడ్డిగూడెం, తుంగతుర్తి మండలాల మీదుగా మద్దిరాల వరకు పలు చోట్ల కల్వర్టుల నిర్మాణం చేపట్టారు. అయితే ఈ కల్వర్టుల సమీపంలోని గ్రామాల ప్రజలు, చిరు వ్యాపారులు, ప్రయాణికులు చెత్త, వ్యర్థ పదార్థాలను తీసుకెళ్లి రోడ్డు కల్వర్టులలో పారబోస్తున్నారు. దీంతో ఈ హైవేపై ఏ కల్వర్టు చూసినా చెత్త, వ్యర్థాలతో నిండిపోతుంది. ఈ ప్రదేశాల వద్ద దుర్వాసన వెదజల్లుతోంది. అలాగే కోతులు, కుక్కలు ఈ వ్యర్థాల వద్ద కల్వర్టుల వెంట తిరుగుతూ రోడ్లపైకి పరుగులు తీస్తుండడంతో ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి. కల్వర్టుల వెంబడి చెత్త, వ్యర్థాలను పోయవద్దని సంబంధిత అధికారులు, గ్రామపంచాయతీలు ప్రజలకు అవగాహన కల్పించినా ఎలాంటి మార్పురావడం లేదు. రోజు రోజుకూ ఈ కల్వర్టులలో చెత్త, వ్యర్థాలు పెరిగిపోతున్నాయి. కల్వర్టులలో పూడిపోయిన చెత్త, వ్యర్థాలను తొలగించాలని, సమీపంలోని ప్రజలు ఇకనుంచి కల్వర్టులలో చెత్త పోయకుండా చర్యలు తీసుకోవాలని హైవే అధికారులను పలువురు కోరుతున్నారు.

చెత్త, వ్యర్థాలతో నిండిపోయింది

అర్వపల్లి శివారులో తుంగతుర్తి వెళ్లే రోడ్డు నందు పొలాల పక్కన హైవే వెంట నిర్మించిన కల్వర్టు చెత్త, వ్యర్థాలతో నిండిపోయింది. దీంతో కోతులు, కుక్కలు ఈ వ్యర్థాల వద్దకు వస్తూ రోడ్డుపై వెళ్లే వారి వెంటపడి కరుస్తున్నాయి. ముఖ్యంగా ఈచెత్త వ్యర్థాలతో దుర్వాసన వస్తుండటంతో ఈ దారిలో వెళ్లలేకపోతున్నాం.

– బందెల వెంకన్న, సీతారాంపురం

డ్రగ్స్ నిర్మూలన అందరి సామాజిక బాధ్యత



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ఎస్పీ నరసింహ, ఏఎస్పీలు, డీఎస్పీలు

సూర్యాపేటటౌన్: డ్రగ్స్ నిర్మూలన అందరి సామాజిక బాధ్యత అని ఎస్పీ నరసింహ అన్నారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో డ్రగ్స్ నిర్మూలన అవగాహన పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ డ్రగ్స్ వల్ల సమాజంలో యువ శక్తి విచ్ఛిన్నమవుతుందని, డ్రగ్స్ మత్తులో దాడులు, నేరాలు పెరుగుతున్నాయన్నారు. విద్యార్థుల్లో, యువతలో మార్పు రావాలని, డ్రగ్స్ నిర్మూలన కోసం బాధ్యతగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు నాగేశ్వరరావు, జనార్దన్ రెడ్డి, డీఎస్పీలు పార్థసారథి, శ్రీధర్ రెడ్డి, మట్టయ్య, నర్సింహా చారి, తదితరులు పాల్గొన్నారు.

చిత్రలేఖనం పోటీల్లో ప్రతిభ

సూర్యాపేట : చిత్రలేఖనం పోటీల్లో జిల్లా కేంద్రంలోని బాలభవన్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి బంగారు, వెండి పతకాలు, ప్రశంసాపత్రాలు అందుకున్నట్లు బాలభవన్ సూపరింటెండెంట్ బండి రాధాకృష్ణ రెడ్డి తెలిపారు. ఈ నెల 5న జరిగిన పోటీల్లో బాలభవన్‌కు చెందిన విద్యార్థులు షాగుఫ్త, సభాఖనం, జాన్సన్‌లు బంగారు పతకాలు, అలాగే శశాంక్, పవన్, ప్రహర్షిణి వెండి పతకాలతోపాటు ప్రశంసాపత్రాలను అందుకున్నట్లు తెలిపారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను, గురువు దాసరి యల్లయ్యను బుధవారం బాలభవన్‌లో ఘనంగా సన్మానించారు. ఈ నెల 26వ తేదీ నుంచి విద్యాశాఖ ఆధ్వర్యంలో బాలభవన్ నందు ఏర్పాటు చేసే వేసవి శిక్షణకు ఎక్కువ మంది విద్యార్థులు హాజరై పలు అంశాలలో శిక్షణ పొందాలని సూచించారు.

అందాల పోటీలు వ్యతిరేకించాలి

సూర్యాపేట అర్బన్ : హైదరాబాద్‌లో జరుగుతున్న మిస్ వరల్డ్ అందాల పోటీలను వ్యతిరేకించాలని మిస్ వరల్డ్ అందాల పోటీల వ్యతిరేక పోరాట వేదిక జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. పట్టణంలో సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ పార్టీ ఆఫీసులో బుధవారం రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పీఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక, ఐద్వా నాయకురాలు మద్దెల జ్యోతి, ఎస్ఎఫ్ఐడబ్ల్యూ నాయకురాలు హేమలత మాట్లాడారు. పాలకవర్గాలు నిర్వహిస్తున్న అందాల పోటీలు మహిళలను కించపరచడానికేనని అన్నారు. కార్యక్రమంలో పీఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు మారసాని చంద్రకళ, కోశాధికారి జయమ్మ, సభ్యులు ఐతరాజు పద్మ, కట్ట కల్పన, ఆఫీస్ పద్మ, భీమనపల్లి పద్మ, గొడ్డలి నరసన్న పాల్గొన్నారు.

రైతుల సమస్యలు పరిష్కరించాలని వినతి



అదనపు కలెక్టర్ రాంబాబుకు వినతిపత్రం అందజేస్తున్న సీపీఐ, ఏఐకేఎస్ నాయకులు

సూర్యాపేట అర్బన్ : రైతుల సమస్యలు పరిష్కరించాలని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం సీపీఐ, ఏఐకేఎస్ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట పలువురు నాయకులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అదనపు కలెక్టర్ రాంబాబుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు దొడ్డ వెంకటయ్య, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొప్పోజు సూర్యనారాయణ, అనంతుల మల్లీశ్వరి, పుట్టపాక అంజయ్య, కత్తి శ్రీనివాస్‌రెడ్డి, కె.రాము, బూర వెంకటేశ్వర్లు, ఎం.రామయ్య, ఎస్.అశోక్, ఎండీ. పాషా, కె.లింగయ్య, డి.సత్యం, మనోజ్, హేమలత తదితరులు పాల్గొన్నారు.

చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి



మాట్లాడుతున్న అదనపు ఎస్పీ నాగేశ్వరరావు

సూర్యాపేటటౌన్ : యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని ఏఆర్ అదనపు ఎస్పీ జనార్దన్ రెడ్డి అన్నారు. బుధవారం రాత్రి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్‌నగర్‌లో ఏర్పాటు చేసిన పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. గంజాయి, మాదక ద్రవ్యాలు, డ్రగ్స్ లాంటి వాటికి అలవాటుపడి జీవితాలు పాడు చేసుకోవద్దని తెలిపారు.

తిరుమలగిరి : తొండ గ్రామంలో బుధవారం రాత్రి పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ నాగేశ్వరరావు మాట్లాడారు. గ్రామంలో ప్రతిఒక్కరూ స్నేహ భావంతో మెలగాలని అన్నారు. డ్రగ్స్, గంజాయి నిర్మూలనకు పోరాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వెంకటేశ్వర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : పౌరులు చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకూడదని డీఎస్పీ పార్థసారథి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన పోలీసు ప్రజా భరోసా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రజలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. యువత డ్రగ్స్, గంజాయికి దూరంగా ఉండాలని అన్నారు. సైబర్ నేరాలకు గురికాకుండా జాగ్రత్తగా ఉండాలని, బెట్టింగ్ ప్రకటనలను నమ్మొద్దని సూచించారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగడం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని తెలిపారు. అనంతరం పోలీసు కళాబృందం సభ్యులు తమ ఆటపాటలతో పలు అంశాలపై ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ క్రాంతి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్ (ఎస్) : శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారిపై నైనా కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ రాజశేఖర్ అన్నారు. బుధవారం రాత్రి మండల పరిధిలోని ఏపూరులో నిర్వహించిన పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమంలో మాట్లాడారు. గ్రామాల్లో యువత చెడు మార్గాలను ఎంచుకొని భవిష్యత్తును ఆగం చేసుకోవద్దని అన్నారు. డ్రగ్స్, గంజాయి, హెరాయిన్ లాంటి వాటికి యువత దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐ శ్రీకాంత్‌గౌడ్, పోలీసులు పాల్గొన్నారు.

జార్జిరెడ్డి వర్ధంతి సభల పోస్టర్ ఆవిష్కరణ

సూర్యాపేట అర్బన్ : విద్యార్థి నాయకుడు జార్జిరెడ్డి వర్ధంతి సందర్భంగా గురువారం నుంచి 14వ తేదీ వరకు జరిగే సభలను జయప్రదం చేయాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు పుల్లూరి సింహాద్రి అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలో వర్ధంతి సభలకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడారు. జార్జిరెడ్డి స్ఫూర్తితో మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు నిర్వహించాలన్నారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ తక్షణమే విడుదల చేయాలని కోరారు. జిల్లా కేంద్రంలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు మందడి శ్రీధర్, మహేష్, పవన్, నవీన్, వినయ్, సాయి కిరణ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ధరల పెంపుతో సామాన్యులపై భారం



తిరుమలగిరి: నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

మద్దిరాల : కేంద్ర ప్రభుత్వం నిత్యావసరాల ధరలను పెంచి సామన్య ప్రజలపై పెనుభారం మోపుతోందని సీపీఐ జిల్లా కమిటీ సభ్యుడు తోట్ల ప్రభాకర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నూనె, గ్యాస్, డీజిల్, పెట్రోల్ ధరలను పెంచి నిరుపేదలను మరింత నిరుపేదలుగా చేస్తోందని అన్నారు. వెంటనే పెంచిన ధరలను తగ్గించాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎల్లంల యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఐ జాతీయ కమిటీ పిలుపు మేరకు బుధవారం తిరుమలగిరిలో నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి ఎస్‌డీ ఫయాజ్, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, ఎండీ ఎక్బాల్, జంపాల మల్లయ్య, నర్సయ్య, అశోక్, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించాలని మాల మహావారియర్స్ జిల్లా అధ్యక్షుడు గండమళ్ల యల్లయ్య కోరారు. మంగళవారం విలేకరులతో మాట్లాడారు. ఈ ధరల పెంపుతో పేదలపై ఆర్థిక భారం పడుతుందని చెప్పారు. అంతర్జాతీయంగా చమురు, గ్యాస్ ధరలు తగ్గుతుండగా ఇక్కడ పెంచడం ఏమిటని ప్రశ్నించారు. బీజేపీ ప్రభుత్వం పేదలపై పెనుభారం మోపుతుందని పేర్కొన్నారు.

భారత రాజ్యాంగ పరిరక్షణకు కృషి చేయాలి



శాంతినగర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు

నాగారం : భారత రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ మండల కోఆర్డినేటర్ పానుగంటి నర్సింహారెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని శాంతినగర్, లక్ష్మాపురం గ్రామాల్లో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. భారత రాజ్యాంగాన్ని కేంద్రంలోని బీజేపీ విచ్ఛిన్నం చేసే కుట్ర పన్నుతుందన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థ పరిరక్షణే కాంగ్రెస్‌పార్టీ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తొడుసు లింగయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎస్‌కె.యాకుబ్‌వలీ, నాయకులు కన్నెబోయిన వెంకటభిక్షం, ఆలకుంట్ల బాలక్రిష్ణ, కాశీ వెంకటేశ్వర్లు, ఎల్మకంటి సోమయ్య, బోయిని లింగమల్లు, బండగొర్ల జనార్దన్, వడ్లకొండ వెంకన్న, మంగదుడ్ల దశరథ, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



తిరుమలగిరి : ఖోక్యానాయక్ తండాలో కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఏపీఎం



పెన్‌పహాడ్ : ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న డీసీఓ పద్మ

తిరుమలగిరి : రైతులు నాణ్యమైన ధాన్యం తీసుకొచ్చి మద్దతు ధర పొందాలని ఏపీఎం మధుసూదన్ కోరారు. బుధవారం ఖోక్యానాయక్ తండాలో ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మహిళా సంఘం సభ్యులు, ప్రేమ్‌ప్రసాద్, సుధాకర్ పాల్గొన్నారు.

తాటిపాములలో కొనుగోలు కేంద్రం ప్రారంభం

తిరుమలగిరి మండలం తాటిపాముల గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం నాయకులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నాయిని కృష్ణ, నర్సయ్య, బోయినిపల్లి కిషన్, మల్లయ్య, ఉపేందర్, రాములు, మహిళా సంఘం నాయకులు కవిత, అంజమ్మ, వెంకటగిరి, నర్సింహ, రైతులు, వీఓఏ మల్లేష్ పాల్గొన్నారు.

దళారులను నమ్మి మోసపోవద్దు

తుంగతుర్తి : రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని డీసీసీబీ డైరెక్టర్, పీఏసీఎస్ చైర్మన్ గుడిపాటి సైదులు అన్నారు. బుధవారం మండల పరిధిలోని అన్నారం, వెలుగుపల్లి, కొత్తగూడెం, బండరామారం, గుడి తండా, మంచతండా గ్రామాల్లో ఏర్పాటు చేసిన పీఏసీఎస్, ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, సొసైటీ వైస్ చైర్మన్ మోడెం శ్రీలత, డైరెక్టర్ భిక్షంరెడ్డి, సీఈఓ వందనపు వెంకటేశ్వర్లు, ఏపీఎం రాంబాబు, మాచర్ల అనిల్, ప్రవీణ్‌రెడ్డి, కుంచాల శ్రీనివాస్‌రెడ్డి, నర్సింగ్, అనోక్, ఏఈఓ సాయిసృజన, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

నాగారం : రైతులు ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకొచ్చి ప్రభుత్వం అందించే మద్దతు ధరను పొందాలని పీఏసీఎస్ చైర్మన్ పాలేపు చంద్రశేఖర్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఈటూరు గ్రామంలో ఏర్పాటు చేసిన పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. అలాగే నాగారం, నాగారం బంగ్లా, వర్ధమానుకోట గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏపీఎం శోభారాణి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పేరాల యాదగిరి, నాగార్జున, మహేష్, రమేష్, మహిళా సంఘాల సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

నూతనకల్ : ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నాగం జయసుధసుధాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎం. శ్రీనివాసరావు, ఎంపీడీఓ సునీత, ఏపీఎం రమణాకర్, సీసీలు సరస్వతి, ముత్తయ్య, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్, గాజుల వెంకటయ్య, భయ్యా గంగయ్య, బండపల్లి సాగర్, పల్సా లింగయ్య, పన్నాల మల్లారెడ్డి, పసుల వెంకన్న, తండు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని డీసీఓ పద్మ, తహసీల్దార్ లాలు అన్నారు. బుధవారం అనంతారం, నారాయణగూడెం గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ నాతాల జానకిరాం రెడ్డి, వైస్ చైర్మన్ మామిడి శ్రీనివాస్, డైరెక్టర్లు బైరెడ్డి రాంరెడ్డి, దొంతగాని శ్రీను, బజార్, ఏఈఓ శ్రావణి, సీఈఓ ఆలకుంట్ల సైదులు, బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎర్రెడ్ల శ్రీనివాస్‌రెడ్డి, గజ్జల సైదిరెడ్డి పాల్గొన్నారు.

కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

అర్వపల్లి : రైతులు ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని తిరుమలగిరి మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ చామంతి నరేష్ కోరారు. జాజిరెడ్డిగూడెం, కాసర్లపహాడ్‌లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు గుడిపల్లి మధుకర్‌రెడ్డి, దాసరి సోమయ్య, ఏఎంసీ డైరెక్టర్లు బి.సైదులు, జలేందర్, ఏపీఎం మల్లేష్, సీసీ నాగయ్య, నర్సింగ వెంకటేశ్వర్లు, బి.మహరాజు, బద్దం యాదగిరి, నల్లగుంట్ల శ్రీనివాస్, లింగరాజు, రవి, సైదుల కిరణ్, కుమార్, నిరంజన్, నిర్వాహకులు కుంభం వెంకటరమణ, కరుణశ్రీ, మౌనిక, సరిత, వీఓఏలు పద్మ, సురాంబ, నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



నాగారం : కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న పీఏసీఎస్ చైర్మన్ చంద్రశేఖర్



నూతనకల్ : కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

సూర్యాపేట అర్బన్ : సూర్యాపేట టౌన్ -1 పరిధిలోని పలు ప్రాంతాల్లో గురువారం చెట్ల కొమ్మలను తొలగిస్తున్నందున ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఏఈ సురేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం రోడ్డు, జాకీర్ హుస్సేన్‌నగర్, శ్రీనగర్ కాలనీ, మాంగళ్య షాపింగ్ మాల్ బ్యాక్ సైడ్, బ్రాహ్మణ కల్యాణ మండపం దగ్గర, రాజధాని టీ స్టాల్ దగ్గర, మెట్రో హాస్పిటల్, మెట్రో హాస్పిటల్ వెనకాల, విజయ్ కాలనీలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు.

తిరుమలగిరి : తిరుమలగిరి సబ్ స్టేషన్ నుంచి నెల్లిబండ తండా ఫీడర్, జలాల్‌పురం సబ్ స్టేషన్ నుంచి ఎం.కె.తండా ఫీడర్, వెలిశాల సబ్ స్టేషన్ నుంచి సిద్ధిసముద్రం ఫీడర్లలో గురువారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు ఏఈ గిరిబాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి 11.30 గంటల వరకు విద్యుత్ నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు.

నూతనకల్ : మండల కేంద్రం, దిర్శనపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని కొన్ని గ్రామాలకు గురువారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ ప్రణయ్ తెలిపారు. బుధవారం విలేకరులతో మాట్లాడారు. 11కేవీ ఫీడర్ల మరమ్మతుల కారణంగా నూతనకల్ సబ్‌స్టేషన్ పరిధిలోని నూతనకల్, యడవెల్లి, దిర్శనపల్లి సబ్‌స్టేషన్ పరిధిలోని మిర్యాల, బిక్కుమళ్ల, తాళ్లసింగారం సబ్‌స్టేషన్ పరిధిలోని మూడ్‌తండా గ్రామాలకు ఉదయం 7గంటల నుంచి 10గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని తెలిపారు. అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని కోరారు.

చివ్వెంల : కుడకుడ గ్రామంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో గురువారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు ఏఈ మల్లయ్య బుధవారం ప్రకటనలో తెలిపారు. గ్రామంలోని వినాయక నగర్, స్నేహనగర్, పీఎంఆర్, జీఎంఆర్ టౌన్‌షిప్, భాగ్యనగర్‌లో అంతరాయం ఉంటుందని తెలి పారు.

అర్వపల్లి : విద్యుత్‌లైన్లకు అడ్డుగా ఉన్న చెట్లకొమ్మల తొలగింపులో భాగంగా గురువారం మండలంలోని రామన్నగూడెం, కొత్తగూడెం, లోయపల్లి గ్రామాలకు ఉదయం 7 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు విద్యుత్ ఏఈ వాస శ్రీకాంత్ తెలిపారు. అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని కోరారు.

సద్వినియోగం చేసుకోవాలి

నాగారం : రాజీవ్ యువ వికాసం పథకాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ కె.మారయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో దరఖాస్తులను స్వీకరించి మాట్లాడారు. మండలంలో 1127 మంది దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. ఆయన వెంట సూపరింటెండెంట్ ముత్తయ్య, సిబ్బంది ఉన్నారు.

అర్వపల్లి : రాజీవ్ యువ వికాసం పథకం కింద రుణాల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తమ దరఖాస్తులను మండల పరిషత్ కార్యాలయంలో అందించాలని ఎంపీడీఓ తిరునగరి గోపి కోరారు. బుధవారం విలేకరులతో మాట్లాడారు. జాజిరెడ్డిగూడెం మండలంలో ఇప్పటి వరకు కార్యాలయంలో 500వరకు దరఖాస్తులు వచ్చాయని చెప్పారు. సమావేశంలో జూనియర్ అసిస్టెంట్ శిల్పిక, సిబ్బంది పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

అర్వపల్లి : సీఎం సహాయనిధి ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తుందని కోమటిపల్లి మాజీ సర్పంచ్ జాల నర్సయ్య అన్నారు. కోమటిపల్లి గ్రామానికి చెందిన నున్న లింగయ్యకు వైద్య ఖర్చుల కోసం ఎమ్మెల్యే మందుల సామేల్ ద్వారా సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ.60 వేల చెక్కును బుధవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు మాంద్ర లింగయ్య, జాల మల్లయ్య, గిలకత్తుల వీరయ్య, వల్లపు శ్రీనివాస్, జాల నరేష్, నున్న లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : సీఎం సహాయనిధిని బాధితులు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్‌పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు తిరుమలప్రగడ అనురాధ అన్నారు. బుధవారం కొత్తగూడెం గ్రామానికి చెందిన చిర్ర లింగరాజుకు రూ. 60వేలు, చామకూరి వీరస్వామికి రూ.34,500, వగలగాని ఉప్పలయ్యకు రూ.23వేలు చొప్పున మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొమిరెల్లి, సుదర్శన్, వీరన్న, మైసయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీల అమలులో నిర్లక్ష్యం తగదు



రావులపల్లిలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

తుంగతుర్తి : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో నిర్లక్ష్యం చేయడం తగదని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. ఆరు గ్యారంటీలను అమలు చేయాలని కోరుతూ బుధవారం రావులపల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపి, వినతి అందజేసి మాట్లాడారు. మొదటగా వెలుగుపల్లి, రావులపల్లి గ్రామాల్లో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ నెల 27న వరంగల్‌లో జరిగే రజతోత్సవ సభకు ప్రజలు భారీ సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుండగాని రాములుగౌడ్, కేతిరెడ్డి గోపాల్‌రెడ్డి, తునికి సాయిలు, గుడిపాటి వీరయ్య, మట్టిపెల్లి కవిత, మల్లేపాక రాములు, కన్నెబోయిన ప్రసాద్, సోమేష్, వీరు, శంకర్, నాగు, యాదగిరి రెడ్డి, యాకూబ్, చింతకుంట్ల సురేష్ పాల్గొన్నారు.